## విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 23 : కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చైతన్య తెలిపారు. నేడు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శేషాద్రి నగర్, వెంకట్రావు నగర్, టవర్ లైన్ రోడ్డు, భాస్కర అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాలు, సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు వివేకానంద నగర్ రోడ్డు, ఎమ్మెల్యే గాంధీ నివాసం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు ( కేజీ –రూపాయలు ). టమాట 13, వంకాయ 23, బెండ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 45, కాకర 35, బీర 40, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 25, కాలీఫ్లవర్ 18, దొండ 15, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలుగడ్డ 24, కీరా 18, దోసకాయ 15, సొరకాయ 12, పొట్లకాయ 23, కందగడ్డ 50, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 19, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# ప్రతి మహిళ 10 మొక్కలు నాటాలి



విమెన్ ఫర్ ట్రీస్ ర్యాలీలో పాల్గొన్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్

దుండిగల్, మే 23 : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి మహిళ తమవంతుగా 10 మొక్కలను నాటాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర నాయక్ సూచించారు. తమ పరిధిలోని వాటర్‌బాడీలను పరిశీలించి రక్షించేలా చర్యలు చేపట్టాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ వార్డులో ఉన్న పెద్దచెరువు వద్ద అమృత్ మిత్ర వాటర్ బాడీ 2.O ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్వాక్రా గ్రూపు, మహిళ పొదుపు సభ్యులందరూ వాటర్ బాడీలను సందర్శించి వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, అదేవిధంగా ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగ్‌లను వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంతకు ముందు కమిషనర్ మహిళా గ్రూపు సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీవో మంజుల, మహిళ రిసోర్స్ పర్సన్స్, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, మే 23 : ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి , శంభీపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

తమ తమ ప్రాంతాల్లోని పలు సమస్యలు తెలియజేయడంతో పాటు వాటి పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రాజు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరుగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆయనకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ విజయనిర్మల



బాలానగర్ : బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ విజయనిర్మల (డిప్యూటీ సివిల్ సర్జన్) బాధ్యతల స్వీకరించారు. శుక్రవారం వినాయక నగర్‌లోని పీహెచ్‌సీలో బాధ్యతలు స్వీకరించారు. ఆయుష్ డాక్టర్ శ్రీదేవి పీహెచ్‌ఎన్ రాములమ్మ, సూపర్‌వైజర్ రవికుమార్ కలిసి డాక్టర్ విజయ నిర్మలను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గర్భిణులకు అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



## పౌష్టికాహార కిట్లు పంపిణీ

కొండాపూర్, మే 23 : క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్లను శుక్రవారం కొండాపూర్ లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో వ్యాదిగ్రస్తులకు అందజేశారు. దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ చంద్ర కృష్ణ మాట్లాడుతూ.. క్షయకు సంబంధించిన పరీక్షలు, మందులు దవాఖానలో ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు మెరుగైన పోషక ఆహారాన్ని అందించేందుకు పౌష్టికాహార కిట్లతో పాటు నెలకు రూ. 1000 ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భీములు, స్టాటిస్టికల్ అసిస్టెంట్ సతీశ్, హెల్త్ విజిటర్ సంతోష్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసన్నలత పాల్గొన్నారు.



దుండిగల్ : బౌరంపేట్, డాలర్ మెడోస్‌లోని విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవానికి బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి



జడ్సీ హేమంత్ సహదేవరావుకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ మంజుల

కొండాపూర్ : చందానగర్ – అమీన్‌పూర్ రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని చందానగర్ కార్పొరేటర్ మంజులరఘునాథ్ రెడ్డి శుక్రవారం శేరిలింగంపల్లి జడ్సీ హేమంత్ సహదేవరావుకు వినతిపత్రం అందజేశారు. పనులు ఆలస్యం అవుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని సకాలంలో పూర్తి చేయాలని జడ్సీని కోరారు. జడ్సీ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ మంజుల తెలిపారు.

## సమన్వయంతో పనిచేద్దాం.. సమస్యలను పరిష్కరిద్దాం



సమావేశం మాట్లాడుతున్న జడ్సీ హేమంత్

మియాపూర్ : ఐటీ జోన్ పరిధిలో సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బర్కడే స్పష్టం చేశారు పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే లక్ష్యంతో కృషి చేయాలని పేర్కొన్నారు. జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఆయా విభాగాల అధికారులతో జడ్సీ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. బల్దియాలో శేరిలింగంపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉన్నందున ప్రజల సౌకర్యమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. శాశ్వత పరిష్కారంగా నాలాల విస్తరణను వర్షాకాలం లోపే ముగించాలని ఆదేశించారు. పురోగతిలో ఉన్న పనులపై అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ పనులను పూర్తిచేసేలా సంబంధిత విభాగాల అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్సీ స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథరెడ్డి సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్ , గంగాధర్ రెడ్డి , రాజ్‌కుమార్ , యూసఫ్ , దేదీప్య , జగదీశ్వర్ గౌడ్ , పుష్ప నగేశ్‌యాదవ్, ఆయా సర్కిళ్ల ఉప కమిషనర్లు సూపర్ టెండింగ్ ఇంజినీర్, గేమ్స్ ఇన్‌స్పెక్టర్ ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : సర్దార్ పటేల్‌నగర్‌లోని శ్రీలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దశమ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం అభిషేకం, ధ్వజారోహణం, యాగశాల కైంకర్యాలు, ఉంజల్ సేవ, పెద్దశేష వాహన సేవ జరిగాయి. నేడు (శనివారం) సింహ వాహన సేవ, ఊరేగింపు, ఉంజల్ సేవ, సర్వభూపాల వాహన సేవ పూజలు జరుగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# రసవత్తరంగా..హౌసింగ్ సొసైటీ ఎన్నికలు

అల్లాపూర్, మే 23 : మోతీనగర్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఐదేండ్లసారి జరిగే సొసైటీ ఎన్నికలు గతేడాది సెప్టెంబర్‌లో జరగాల్సి ఉండగా వాయిదా పడుతూ వస్తున్నాయి. మే 28 న నిర్వహించేందుకు సొసైటీ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. మూడు రోజులుగా ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. ఎన్నికల ఉపసంహరణకు గురువారం చివరి రోజు కావడంతో సొసైటీ సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఆందోళనకు దిగారు. దీంతో మోతీనగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణమంతా ఘర్షణ వాతావరణం నెలకొన్నది.

### ఆరోపణలు సరాసరి..

గతంలో సొసైటీసభ్యులుగా ఉన్న సమయంలో ఇద్దరు సొసైటీకి బకాయి పడ్డారని అవి చెల్లించకుంటే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉండదని మరోవర్గం వారు ఆరోపిస్తున్నారు. ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. పరిశీలన నిమిత్తం పై అధికారులకు పంపినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. గతేడాది నవంబర్‌లోనే చెల్లించాల్సిన మొత్తం సొసైటీకి ప్రత్యర్థివర్గం చెల్లించిందని అందుకు సంబంధించిన ట్రిబ్యునల్ తీర్పు తమ వద్ద ఉందని సొసైటీ నిబంధనలకు అనుగుణంగానే ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.

### ఆది నుంచి వివాదాలే.. ఆదాయం ఉన్నా అభివృద్ధి శూన్యం

1965లో అప్పటి అవసరాల నిమిత్తం మోతినగర్ కో– ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు అయింది. సొసైటీ కోసం ఏర్పాటు చేసిన లే అవుట్‌లో ఎకరం పైగా స్థలం సామాజిక భవనం షాపింగ్ కాంప్లెక్స్ కోసం వదిలిపెట్టారు. 40 షటర్లు, ఫంక్షన్‌హాల్ సామాజిక భవనం నిర్మించారు. షట్టర్ కు పదివేల చొప్పున నెలకు నాలుగు లక్షల ఆదాయం వస్తుంది. ఫంక్షన్‌హాల్‌ను ఒక్క ఫంక్షన్‌కు రూ.50 వేల చొప్పున అద్దెకు ఇస్తుంటారు. ఈ లెక్కన ఏడాదికి కోటి నుంచి కోటిన్నర పైగా సొసైటీ కి ఆదాయం వస్తున్నది.

### ఎన్నికలొచ్చినప్పుడల్లా విమర్శలు

ప్రతి ఐదేండ్లకు ఓసారి సొసైటీకి ఎన్నికలు జరుగుతుంటాయి. హౌసింగ్ సొసైటీ పాలక సభ్యులు అవినీతికి పాల్పడుతున్నారని ఎన్నికలొచ్చినప్పుడల్లా విమర్శలు చేసుకోవడం సర్వసాధారణంగా మారింది. సంవత్సరానికి కోట్లలో ఆదాయం ఉన్న మోతీనగర్ కో–ఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని.. వచ్చే ఆదాయాన్ని పాలక సభ్యులు స్వాహా చేస్తున్నారని సొసైటీ అధికారులకు కూడా భాగస్వామ్యం ఉందని పలువురు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.


మోతీ నగర్ కో– ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భవనం

### శిథిలావస్థకు.. సామాజిక భవనం


30 ఏండ్ల క్రితం నిర్మించిన ఫంక్షన్‌హాల్ సామాజిక భవనం శిథిలావస్థకు చేరిన పట్టించుకున్న నాథుడే లేరని విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇక సొసైటీకి సంబంధం లేని వారు సభ్యులుగా ఉన్నారని, ఒక వర్గం వారికి సంబంధించిన ఓట్లు అధికంగా ఉండడంతో దశాబ్దాలుగా వారే ఇక్కడ పెత్తనం చలాయిస్తున్నారు. వారు బలపరిచిన ప్యానల్ సభ్యులే గెలుపొందుతారన్నది ఇక్కడ బహిరంగ రహస్యం. మోతీనగర్ సొసైటీలో అనేక అక్రమాలు జరిగాయని స్థానిక ఎమ్మెల్యేకు కూడా గతంలో సొసైటీ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది ఈసారి జరిగే ఎన్నికలు మాత్రం రసవత్తరంగా మారాయి. సొసైటీ సభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఈసారి తమకు అవకాశం ఇస్తే పూర్తిస్థాయిలో సొసైటీని ప్రక్షాళన చేస్తామని.. ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. మున్సిపాలిటీ నుంచి జీహెచ్‌ఎంసీలో విలీనమైన తర్వాత కూడా ఇంకా సొసైటీ అవసరం ఏంటని..? పన్నులు జీహెచ్‌ఎంసీకి చెల్లిస్తున్నం.. జీహెచ్‌ఎంసీ మౌలిక వసతులు కల్పిస్తుంది. మోతీనగర్ కో–ఆపరేటివ్ సొసైటీని జీహెచ్‌ఎంసీలో విలీనం చేసుకుంటే బాగుంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా హౌసింగ్ సొసైటీ ఉన్నతాధికారులు స్పందించి సొసైటీలో జరుగుతున్న అక్రమాలను వెలికితీసి పారదర్శకంగా నిధులు సొసైటీ అభివృద్ధికే వెచ్చించాలని మరికొందరు సొసైటీ సభ్యులు కోరుతున్నారు. దాంతోపాటు ఓటరు కార్డు ప్రక్షాళన జరుగాలని అంటున్నారు.


శిథిలావస్థకు చేరిన సామాజిక భవనం

## చెరువులను తలపిస్తున్న.. చందానగర్ రోడ్లు



కొండాపూర్, మే 23 : చిన్న వానకే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. శాశ్వత పరిష్కారం చూపడం లేదంటూ చందానగర్ డివిజన్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చందానగర్ సర్కిల్ –21 పరిధిలోని చందానగర్ డివిజన్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలో చిన్న వానకే అంతర్గత రహదారులు చెరువుల్లా మారుతున్నాయి. వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, చిన్నపిల్లలు రోడ్లపై నడిచేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలనా స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కుత్బుల్లాపూర్, మే 23 : చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం మెరుగైన వైద్యసేవలను అందించేందుకు బాధిత కుటుంబసభ్యులకు ఎల్వోసీ అందజేశారు. 126 – జగద్గిరిగుట్ట డివిజన్, కూన మహాలక్ష్మినగర్‌కు చెందిన జోడు సురేఖ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీసాయినగర్‌కు చెందిన ఎం. శాంత కుటుంబసభ్యులకు జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ రూ.2.70 లక్షల ఎల్వోసీ అందజేశారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సహకారంతో పేదలకు సహకారం అందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పిస్తా..



మియాపూర్, మే 23 : కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు అన్నారు. బృందావన్ కాలనీలో స్థానికులతో కలిసి శుక్రవారం కార్పొరేటర్ పర్యటించారు. అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పటిష్టమైన డ్రైనేజీ, వరద కాలువల నిర్మాణంతో పూర్తిస్థాయి వసతులతో తీర్చిదిద్దుతున్నారు. కాలనీ వాసుల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామనీ కార్పొరేటర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు



బాలానగర్ : బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన పింగళి నరేశ్‌రెడ్డికి బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రామ్‌చందర్ ముదిరాజ్, ఎండీ ఖాజా, బాబా, ఎలిజాల యాదగిరి, సింగ జోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## డిజిటల్ వేదికపై బ్యాడ్మింటన్ ఇండియా ఫ్యాన్లీ యాప్

శేరిలింగంపల్లి : బ్యాడ్మింటన్ ఆటగాళ్లు, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే 'ఫ్యాన్లీ ' యాప్ రూపొందింది. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ డిజిటల్ యాప్‌ను భారత బ్యాడ్మింటన్ జాతీయ కోచ్. అర్జున అవార్డు గ్రహీత పుల్లెల గోపీచంద్ శుక్రవారం సాయంత్రం ఫ్యాన్లీ సహ వ్యవస్థాపకులు శ్రీనివాసన్ బాబు, శరవణన్ కనగరాజు, శ్రీదేవి సిరాలతో ఆవిష్కరించారు. ఫ్యాన్లీ యాప్ ద్వారా జాతీయ స్థాయి నుంచి పాఠశాల స్థాయి ఆటగాడి దాకా అలాగే ఆటను అభిమానించే అభిమానులందరికీ ఒకే ఇల్లులా మారుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ యాప్‌ను యాపిల్ , గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

కార్యక్రమంలో కానూరి వంశీధర్ కోశాధికారి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, యు.వి.ఎన్. బాబు జాయింట్ సెక్రటరీ (ఈవెంట్స్ & ప్రొటోకాల్) బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, సుప్రియా దేవ్‌గన్ ,బ్యాడ్మింటన్ గురుకుల్ వ్యవస్థాపకురాలు, ప్రపంచ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత పాల్గొన్నారు.

